ఆధ్యాత్మికత ఉట్టిపడిన గరుడసేవ

నిండుపున్నమివేళ...తిరుమలలో మంగళవారం రాత్రి శ్రీనివాసుడు ఉత్సవమూర్తి మలయప్పస్వామి గరుడునిపై విహరించి భక్తులను కటాక్షించారు.

తిరుమల,ప్రభాతవార్తప్రతినిధి:

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు దుర్మరణం

- మరో ఉపాధ్యాయుడికి తీవ్రగాయాలు

కుప్పంరూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని మల్లానూరు సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఉపాధ్యాయుడు దుర్మరణం చెందాడు. మరో ఉపాధ్యాయుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. కుప్పం మండలం డి. అగ్రహారం ప్రభుత్వ ఎంపిపి పాఠశాలలో పెద్దకన్నలికి చెందిన వేణుగోపాల్ ఆచారి (52) పనిచేస్తున్నారు. ఈయన 1998 డిఎస్సీ బ్యాచ్‌కు చెందిన వ్యక్తి కాగా ఈఏడాది జూన్ 24న విధుల్లో చేరాడు. ఇతనితో పాటు మండలంలోని కనమపచ్చార్లపల్లికి చెందిన పిఎస్‌హెచ్‌ఎం గోవిందస్వామిలు ఇద్దరూ కలసి ఎపి03ఆర్8860అనే టు వీలర్‌లో వస్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో వేణుగోపాల్ ఆచారి మృతి చెందగా, గోవిందస్వామికి తీవ్రగాయాలయ్యాయి. సంఘటనా స్థలిని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈసంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆధ్యాత్మిక నగరానికి వరద ముప్పు తప్పదా!?

ఆక్రమణల్లో కాలువలు,గుంటల్లో కాలనీలు

ప్రభాతవార్త–తిరుపతి:

వరుసగా నాలుగైదు రోజులు భారీ వర్షాలు కురిస్తే తిరుపతిలో వరదనీరు ప్రవహించలేని దుస్థితి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త.ప్లాస్టిక్ కవర్లతో ప్రధాన మురికికాలువలు పేరుకుపోవడం, కాలనీల్లో మురికినీటి కాల్వలు చాలావరకు వెడల్పులేకపోవడం వంటి ప్రధాన సమస్యలు నేటికీ ఎదురవుతున్నాయి. కుచించికుపోయిన కాల్వలు, ప్లాస్టిక్‌తో పేరుకుపోయిన కాల్వలతోప్రమాదం తప్పదనే సంకేతాలు ,హెచ్చరికలు ఉన్నాయి. ఈ విషయం ఇప్పుడు అటు నగరవాసులను, ఇటు నగరపాలక అధికారులను కలవరపరుస్తోంది. తెలంగాణారాష్ట్రం హైదరాబాద్ నగరంలో వరదలకు నీరు రోడ్లపై మనిషిలోతులో నిల్వతో ఇళ్ళన్నీ నీళ్ళలోనే ఉండటం వింటున్నాం. ఈ నేపథ్యంలో తిరుపతిపుణ్యక్షేత్రంలో కూడా వరదనీటితో ముప్పు తప్పదనే ఆందోళన సీనియర్ సిటిజన్లు, పర్యావరణ శాస్త్రవేత్తల్లో వ్యక్తమవుతోంది. ఆధ్యాత్మిక నగరంగా విరాజిల్లుతున్న తిరుపతికి వరదముప్పు పొంచి వుందా!? భారీగా వరదలు వచ్చి ఊహించనిరీతిలో వర్షాలు కురిస్తే వరదనీరు ప్రవహించడానికి సరైన కాలువలు లేక ఆక్రమణలకు గురయ్యాయి. రెండురోజులు జోరు వానలకే తిరుపతి నగరంలో దాదాపు కాల్వలు,రోడ్లన్నీ చెరువును తలపించేలా తయారవుతున్నాయి.నగరంలో చాలావరకు కాలనీలు మురికికాల్వలు ఆక్రమణలకు గురవడం, కాల్వలపైనే అపార్టుమెంట్లు నిర్మించేయడం, చెరువులు,గుంటల ప్రాంతాల్లో కాలనీలు ఏర్పడి భవనాలు వెలిశాయి. దీంతో వరదనీరు బయటకు వెళ్ళలేని పరిస్థితి ఉంది. రెండేళ్ళ క్రిందట తిరుపతినగరంలో కురిసిన భారీ వర్షాలకు పాత రేణిగుంటరోడ్డు, తిరుచానూరురోడ్డు, లక్ష్మీపురంకూడలి ప్రాంతాల్లో ప్రధాన రోడ్లు మినీచెరువులుగా దర్శనమిచ్చాయి. వరదనీరు బయటకు వెళ్ళే అవకాశం లేక నిలచిపోవడం, వరదనీటి కాల్వలో ఓ ప్రైవేటు ఉద్యోగి కొట్టుకుపోవడం ,చివరకు మృతదేహంగా తేలడం వంటి దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంకా పలుప్రాంతాల్లో ఇళ్ళు గోడలు పడి ,నేలకూలిపోయాయి. సరిగ్గా పదేళ్ళక్రిందట తిరుపతి నగరంలో భారీగా కురిసిన వరదలకు నగరం జలమయంగా మారింది. రోడ్లు,కాలనీలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. అప్పట్లోనే మురికినీటి కాల్వల ఆక్రమణలపై, వరదనీరు సక్రమంగా ప్రవహించేందుకు చర్యలు చేపట్టేప్రతిపాదనలు సిద్ధం చేశారు. కాల్వల ఆక్రమణలు తొలగించాలని అధికారులు నిర్ణయించారు. అయితే అవి కార్యరూపం దాల్చలేదు. వరదలొస్తే మాత్రం తిరుపతి నగరంలో పరిస్థితి ఏంటనేది ఇప్పుటు అన్ని వర్గాల్లోనూ ఆలోచన చేయాల్సి వస్తోంది. ఇప్పటికే నగరంలో చాలావరకు కాలనీల్లో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవతో నగరపాలకసంస్థ అధికారులు ప్రధాన మార్గాల్లో మురికినీటి కాలువల వెడల్పుచేయడం, వరదనీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. అయినా తిరుపతినగరంలో ప్రధానంగా శేషాచలంకొండల్లో తిరుమల అడవులపైనుంచి వచ్చే వరదనీరు కపిలతీర్థం నుండి తిరుపతి కెటిరోడ్డు, అన్నారావుకూడలి, ఖాదీకాలనీ, అక్కారాంపల్లి మీదుగా వెళ్ళేందుకు 60అడుగుల నీటికాల్వ ఉండేదని,ఆ కాల్వ ఇప్పుడు పూర్తిగా ఆక్రమణలకు గురై పోవడంతో వరదనీరు ప్రవహించలేని దుస్థితిలో ఉంది. తిరుపతినగరంలో దాదాపు 16చెరువులు పూర్తిగా కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయి పెద్దపెద్ద భవనాలు, అపార్టుమెంట్లుగా మారిపోయాయి. వరదలు వస్తే తిరుపతి నగరం ముప్పుఉందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

తెలుగుదేశంలో పార్టీ టిక్కెట్టు లొల్లి

శ్రీకాళహస్తి పార్టీ సమావేశంలో వాదోపవాదాలు

శ్రీకాళహస్తి,
ఆగస్టు 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి తెలుగుదేశంపార్టీలో రాబోవు ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు లొల్లి చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ క్లస్టర్,బూత్‌లెవల్‌కమిటిలు, మండల పార్టీ అధ్యక్షుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ శాసనసభ్యుడు సత్రవాడమునిరామయ్య, మాజీ మార్కెటింగ్ కమిటి అధ్యక్షుడు రంగినేని చెంచయ్యనాయుడు మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి.ఈ నెల 5న పార్టీ నాయకుడు నారాచంద్రబాబునాయుడు శ్రీకాళహస్తి పర్యటన ఖరారు అయ్యింది.దాంతో ఆయన పర్యటన విజయవంతం చేయటానికి కార్యకర్తలను చైతన్య పరచుటకు సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి తనకు నారాలోకేష్ రాబోవు ఎన్నికల్లో పార్టీ టిక్కెట్టు ఖరారు అని ప్రకటించారని చెబుతుండగా మాజీ శాసనసభ్యుడు సత్రవాడ మునిరామయ్య ఇప్పుడు పార్టీ టిక్కెట్టు ప్రస్తావన ఎందుకు? అంటూ అభ్యంతరం చెప్పటంతో మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేనిచెంచయ్యనాయుడు నారాలోకేష్ ప్రకటించారు కదా అని ప్రశ్నించటంతో మీకు తెలియదు అంటూ సత్రవాడ మునిరామయ్య వ్యాఖ్యానించటంతో ఇరు వర్గాల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఈ వాదోపవాదాలు పార్టీ జిల్లా అధ్యక్షుడు నరసింహాయాదవ్, మరో మాజి శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు సమక్షంలోనే జరిగింది. వారు అందరిని సర్దుబాటు చేసినట్లు సమాచారం. అయితే పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా పార్టీ టిక్కెట్టు లొల్లి చేసుకోవటం చర్చనీయాంశంగా మారింది.పార్టీ ప్రత్యేకంగా సర్వేలు నిర్వహిస్తుంది.ఈ నేపథ్యంలో ఈ సారి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి జీవన్మరణ సమస్యకాబట్టి అధినేత ఆచితూచి నిర్ణయాలు తీసుకోనున్నట్లు పార్టీ పరిశీలకులు చెబుతున్నారు. తిరుపతిజిల్లాలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి గందరగోళంగా మారింది. అందరిని ఏకత్రాటిపైకి తీసుకురావటానికి చంద్రబాబునాయుడు నిత్యం సమీక్షలు జరుపుతున్నారు.ఆయన పార్టీ విజయమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని సూచిస్తున్నారు.కానీ శ్రీకాళహస్తిలో 'పార్టీ టిక్కెట్టు లొల్లి' చోటు చేసుకుంది. మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.

ఇది ప్రజల బాగుకోరే ప్రభుత్వం

- మంత్రి రోజా

నగరి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

ఇది ప్రజల బాగు కోరే ప్రభుత్వం అని మంత్రి రోజా అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి చింతలపట్టెడలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె పర్యటించారు. స్థానికులు బాణసంచా పేలుళ్ళ నడుమ గజమాలలు, శాలువలతో హారతులు పట్టి ఆమె నాలుగేళ్ళలో ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని నివాశితులకు వివరిస్తూ సంక్షేమ బుక్‌లెట్స్ అందజేశారు. ఆమె మాట్లాడుతూ రానున్న కాలంలోను ఈ సంక్షేమం అభివృద్ధి ఇలాగే కొనసాగేందుకు మరింత మేలును చేకూర్చేందుకు ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని మేలు చేసిన వారిని గుర్తించుకుంటే అభివృద్ధికి బాటలు వేసిన వారు అవుతామన్నారు. టీడీపీ నాయకులకు అధికార దాహం తప్ప ప్రజాశ్రేయస్సు పట్టదన్నారు.14 ఏళ్ళ పాలించిన ఆ పార్టీ ప్రజలకు ఏం మేలు చేసిందో ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణ, మున్సిపల్ పార్టీ కన్వీనర్ అయ్యప్పన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, హౌసింగ్ డీఈ శంకరప్ప, సీడీపీవో కృష్ణవేణి, మెప్మా టీఎల్ఎం సునీత, కౌన్సిలర్లు నళిని, ఇంద్రయ్య, మురుగ, నాయకులు నటరాజన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గజవాహనంపై ఊరేగిన అలిమేలు మంగమ్మ

తిరుచానూరు, ఆగష్టు 1,ప్రభాతవార్త

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు మంగళవారం సాయంత్రం గజవాహనం పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. అమ్మవారి జన్మనక్షత్రం ఉత్తరాషాఢ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీకృష్ణస్వామి ముఖ్యమండపంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు గజవాహనం పై తేరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్, ఏవిఎస్వో శైలేంద్ర బాబు, సూపరింటెండెంట్స్ శేషగిరి, మధుసూదన్, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, విఐ రామ్మోహన్, జమేదారు ధనంజయుడు, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, అశోక్, గణేష్, భాస్కర్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3

ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ సక్సెస్

చంద్రుని వైపు వడివడిగా...



అంతరిక్షంలో చంద్రుని వైపు దూసుకెళుతున్న చంద్రయాన్-3

శ్రీహరికోట (తడ), ఆగస్టు 1 ప్రభాతవార్త

చంద్రయాన్-3 ఉపగ్రహం జాబిలి కక్ష్యకు వడివడిగా దూసుకెళ్తోంది. భూకేంద్రాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహించిన 6వ రైజింగ్ ఆపరేషన్ సక్సెస్ అయ్యింది. భూకక్ష్యను వీడి ఈ ఉపగ్రహం చంద్రుని వైపు పయనిస్తోంది. మరో ఐదురోజుల్లో చంద్ర కక్ష్యను చేరి చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తుంది. అనంతరం ఈ నెల 23న చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ అవుతుంది. ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత క్లిష్టమైన రైజింగ్ ఆపరేషన్ నిర్వహించి ట్రాన్స్‌లూనార్ కక్ష్యలోకి చంద్రయాన్-3ని ప్రవేశపెట్టారు. ఈ నెల 5న లూనార్ ఆర్బిట్ ఇన్‌సర్షన్ (ఎల్ఓఐ) ఆపరేషన్ నిర్వహిస్తారు. అది విజయవంతమైతే చంద్ర కక్ష్యలోకి చంద్రయాన్-3 ప్రవేశిస్తుంది. బెంగళూరులోని ఇస్ట్రాక్ సెంటర్ నుంచి మంగళవారం తెల్లవారుజామున చంద్రయాన్-3ని శాస్త్రవేత్తలు అనుకున్న లక్ష్యం వైపు నడిపించడంలో సక్సెస్ అయ్యారు.

ఎస్వీమ్యూజియంలో ఆలయాన్ని పోలిన ఆధ్యాత్మిక అనుభూతి

-టిటిడి ఇఓ ధర్మారెడ్డి

తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి: ఆనందనిలయంలో కొలువైన వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనుభూతి భక్తులకు ఎస్వీమ్యూజియం సందర్శన సమయంలో కలిగించేలా అభివృద్ధిపనులు వేగవంతం చేయాలని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి కోరారు. మ్యూజియంలోని పలు జోన్‌ల అభివృద్ధి పనులపై నిశితంగా సూచనలు చేశారు. ఆలయ అనుభూతి కల్పించే పనులు, అన్నమయ్యగ్యా లరీ, స్వామివారి ఆభరణాలు, నాణేలు,పురాతన వస్తువులు హోలోగ్రామ్ టెక్నాలజీతో ప్రదర్శించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఆభరణాల 3డి ఇమేజింగ్ ద్వారా భక్తులు తాము స్వామివారి నిజమైన ఆభరణాలు చూస్తున్నామనే అనుభూతి కలగాలన్నారు.

రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన.. అభివృద్ధి జీరో

- మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

వి.కోట, ఆగస్టు 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అస్తవ్యస్త పాలన సాగిస్తోందని అభివృద్ధి జీరో అని మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక జడ్పీ బంగ్లాలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమం కోసం కేటాయించే నిధులు దారి మళ్లించి దేనికి ఖర్చుచేశారనేది మిస్టరీగా మిగిలిపోయిందన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన డ్రిప్ ఇరిగేష్, ఆదరణ పథకం, కార్పోరేషన్ల నిధులు అటకెక్కాయన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సొంత బ్రాండ్లతో విక్రయాలు చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. పలమనేరు నియోజకవర్గంలో ఏనుగుల దాడులు అరికట్టడంలో విఫలమయ్యారన్నారు. సమావేశంలో నేతలు రామచంద్రనాయుడు, రంగనాథ్, రాంబాబు, శివకుమారి, బాలాజీ, కిషోర్ గౌడు పాల్గొన్నారు.

గరుడవాహనంపై కళ్యాణ వెంకటేశ్వర స్వామి

చంద్రగిరి,ఆగస్టు 1 ప్రభాతవార్తః

పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారు గరుడవాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగేతూ భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా భక్తులు స్వామివారి దివ్య రూపాన్ని చూసి పులకితులయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈఓ వరలక్ష్మి,ఏఈఓ ఎం.గోపినాథ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్‌కుమార్,చంద్రగిరి ఎస్ఐ,అర్చకులు బాలాజి రంగ కుమార్,సంతాన కృష్ణన్,డా॥లక్ష్మీ రాజేష్,విష్ణు స్వామి,జమేదార్ రమణయ్య,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నారద పుష్కరిణిని పట్టించుకోరా !

ఖాళీ కోనేరు:పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు

పరుగులు తీస్తున్న ఆడికృత్తిక ఉత్సవాలు

శ్రీకాళహస్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయ ఇంజనీరింగ్ పని తీరు రోజు రోజుకు తీసికట్టుగా మారింది.దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ విభాగం కార్యాలయంలోని ఎసి గదులను వదలిపెట్టడం లేదు. ఉత్సవాలంటే వారికి జవాబుదారి తనం లేదు. ఆడికృత్తిక మహోత్సవాలు ఈ నెల 4 నుంచి ప్రారంభం కానున్నాయి.కానీ ఉత్సవాల్లో భాగంగా స్నానమాచరించే తలనీలాలు సమర్పించుకునే స్వామి అమ్మవార్ల తెప్పోత్సవంకు సంబంధించిన వైష్ణవకోనేరులో నీరు పాచిపట్టి దుర్గంధంగా మారింది. కానీ ఇంజనీరింగ్ అధికారులకు పట్టదు. శ్రీకాళహస్తి దేవస్తానంలో పనులు తీసుకుంటే ఎన్ని సంవత్సరాలైన సాగదీయవచ్చుననే ధీమాలో ఉన్న కాంట్రాక్టర్లున్నారు.ఇందుకు నిదర్శనం వాహనాల మండపం సాగుతున్న నిర్మాణం. అధికారుల తప్పిదాలపై పాలకులు చేతులు సాచుకునే పరిస్తితి.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ శాఖ పరిస్థితి రోజు రోజుకు తీసికట్టుగా మారింది.ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల్లో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఆగస్టు నెలలో ఆడికృత్తిక మహోత్సవాలు జరుగుతాయి. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలోనూ, అనుబంధంగా విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి కొండపై ఆడికృత్తికను మహోత్సవాలుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది ఆడికృత్తిక మహోత్సవాలు ఆలస్యంగా వచ్చాయి.ఈ నెల 4 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల్లో 7వ తేది నుంచి ప్రధాన ఉత్సవాలు ప్రారంభమౌతాయి. భరణి, కృత్తిక, తెప్పోత్సవం ఎంతో ప్రాధాన్యత కల్గి ఉంది.భరణి నుంచి భక్తులు వేలాది మంది తలనీలాలు సమర్పించుకొని,కోనేరులో స్నానమాచరించి తలనీలాలు సమర్పించుకుంటారు.ఆడికృత్తిక సందర్భంగా వేలాది మంది భక్తులు కావళ్ళుతో వచ్చి మొక్కులు సమర్పించుకుంటారు.నారదపుష్కరిణిలో స్నానమాచరిస్తారు. అయితే నేడు కోనేరులో పరిస్తితి గమనిస్తే నీరు అడుగింటి పోయాయి.ఉన్న నీరు పాచిపట్టి దుర్గంధం వెదజల్లుతుంది. సాధారణంగా ప్రతి ఏడాది కోనేరులో నీరు ఉండదు.కోనేరుకు సమీపంలోని కుమారస్వామి తిప్పపై మున్సిపాలిటి నిర్మించిన రిజర్వాయర్ నుంచి నీటిని పైప్‌లైన్ల ద్వారా నింపటం ఆనవాయితి.

ఇంజనీర్ వివరణ

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించే కుమారస్వామి తిప్పపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో నిర్వహించే ఆడికృత్తిక ఉత్సవాల ఏర్పాట్లు కోనేరులో నీటికి సంబంధించి ప్రభాత వార్త సంబంధిత ఇంజనీర్ వేణుగోపాల్‌ను వివరణ కోరగా ఆయన పొంతన లేని సమాధానాలు చెప్పారు. కోనేరులో నీరు లేదంటే ట్యాంకర్లతో నింపుతున్నట్లు వివరణ ఇచ్చారు. టాంకర్లు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నిస్తే నింపుతాము అని చెప్పారు.

తిరుపతి నుంచి త్వరలో అంతర్జాతీయ విమానా సర్వీసులు

- ఎంపీ గురుమూర్తి

రేణిగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఎయిర్ ఇండియా సీఈవోతో తిరుపతి ఎంపీ

తిరుపతి ఎంపీ గురుమూర్తి మంగళవారం ఢిల్లీలోఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసెస్ సీఈవో అశోక్‌సింగ్‌ను కలసి రేణిగుంట (తిరుపతి) అంతర్జాతీయ విమా నాశ్రయం నుంచి అంతర్జాతీయ విమానా శ్రయ సర్వీసులు ప్రారంభించాల్సి ఉందిగా కోరారు. సీవోకు శ్రీవారి పుష్పాలతో కూడిన పటాన్ని బహుకరించారు. రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి కువైట్‌కు నేరుగా ఎయిర్ ఇండియా అంతర్జాతీయ విమానాలు నడపాలని కోరారు. రేణిగుంట(తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇటీవల కాలంలో పెరుగుతున్న ప్రజాధరణను ఆయన దృష్టికి తెచ్చారు. అంతర్జాతీయ విమానాలు నడపడం వలన అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఎయిర్ ఇండియా సీఈవో అశోక్‌సింగ్ సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలో కొత్త విమానాలు రానున్నాయని సెప్టెంబరు, జనవరి మధ్యలో తిరుపతి నుంచి కువైట్‌కి విమానం నడిపేందుకు కృషి చేస్తామని చెప్పారని తెలిపారు.

పేకాట రాయుళ్లు.. కోళ్లపందేల జూదరులు అరెస్ట్

పెద్దపంజాణి, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని నిడిగుంట – శివాడి మధ్య అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుమందిని అరెస్ట్ చేసి వారినుంచి 31వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అలాగే పెద్దకాపల్లి పంచాయతీ కొత్తబూరగపల్లి వద్ద కోడిపందేలు ఆడుతున్న ఎనిమిది జూదరులను అరెస్ట్ చేసి యాభైవేల నగదు, నాలుగు కోళ్లు, నాలుగు కోడికత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో చట్టవ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

గొల్లపల్లెమ్మ ఆలయంలో చోరీ

రొంపిచర్ల ఆగస్టు 1 ప్రభాతవార్త

గానుచింత దాసరి గుడెంలో ఉన్న గొల్లపల్లెమ్మ ఆలయంలో దొంగలు పడ్డారు.. ఆలయంలో నగలను ఆపహరించికేళ్లారు. ఆమేరకు పోలీసులకు ఆలయ ధర్మకర్త రామయ్య పిర్యాదు చేశారు. ఎస్..ఐ కృష్టయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎవరు ఆలయంలో లేనిది గమనించి ఆలయంలో అమ్మవారి తాళ్లి బోట్టును చోరీ చేశారని తెలిపారు. అదే క్రమంలో మద్దిపట్లవారిపల్లెలో విరూపాక్షి అమ్మ వారి ఆలయంలో కూడా చోరీ జరిగింది. కొందరు యువకు గ్రామాల్లో చెత్తను, ప్లాస్టిక్ బాటల్‌సను సేకరించి క్రమంలో చోరీకు పాల్పడుతున్నారని ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో చోరీల పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలన్నారు. కొత్త వ్యక్తులు సంచారిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

జిప్సంతోనే అధిక దిగుబడి

రొంపిచర్ల ఆగస్టు 1 ప్రభాతవార్త

వేరుశనగ పంటకు జిప్సం వేయడం వలన అధిక దిగుబడి సాధించవచ్చునని రొంపిచర్ల 2 రైతు భరోసా కేంద్రం ఇన్ చార్జి వెంకటరమణ నాయక్ చెప్పారు. వెస్సార్ రైతు పొలండి కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోడిపాటివారిపలెల్ల లొ రైతులకు జిప్సంపై అవగాహన కల్పించారు. ఎకరాలకు రెండు బస్తాలు జిప్సం వేయాలన్నారు. దీని వలన వేరుశనగ కాయాలు నాణ్యత గా ఉండి అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. వేరు శనగ విత్తనాలు వేసే ముందు దుక్కిలో 100 కిలోల వంతున జిప్సం వేసుకొవాలన్నారు.

రేపు శ్రీ కనకనాశమ్మ ఆలయంలో ఆడికృత్తిక ఉత్సవాలు

కుప్పంరూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని పెద్దవంక గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న కనకనాశమ్మ ఆలయంలో ఈనెల 3న ఆడి18 ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కావ్య సుబ్రమణ్యం, ఎంపిటిసి మోహన్, ఆలయ ఛైర్మన్ దొరై గౌండర్ తెలిపారు. గురువారం ఉదయం అమ్మవారికి అభిషేకం, విశేషాలంకరణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అనంతరం అమ్మవారి దర్శనం, సంతానప్రాప్తికై పూజలు, దెయ్యాలు తరిమేసే కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

గీతామందిరంలో శ్రీ సత్యనారాయణ స్వామివ్రతం

పుత్తూరురూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న గీతామందిరంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం సాయంత్రం ఆలయంలో భక్తిశ్రద్ధలతో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలోని శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. సాయంత్రం స్వామివారికి విశేష పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు.

కరాటేలో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

రేణిగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ షిటోకైడు అసోసియేషన్ నిర్వహించిన కరాటే పోటీలోరేణిగుంట శ్రీచైతన్య 4వ తరగతి విద్యార్థి గంట రిసిత్ కాటా విభాగంలో బంగారు పతకం, కమిటేలో వెండి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అత్యంత ప్రతిభ కనబరచిన రిషిత్‌ను శ్రీ చైతన్య అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సురేష్, ప్రధానోపాధ్యాయురాలు అంసవేణి, డీన్ శివనాగేశ్వరరావు, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి మోహన్, ప్రైమరీ ఇన్‌చార్జి భాగ్యశ్రీ, విద్యాసంస్థ బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగవంతం

– మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్

కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త

కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఛైర్మన్ అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రధాన రహదారిలో దశాబ్దాలనాటి డ్రైనేజీల స్థానంలో నూతన డ్రైనేజీలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే పలుచోట్ల ఏళ్ల తరబడి కాలువల్లో పేరుకుపోయిన చెత్తచెదారాలు వెలికితీయించామన్నారు. వార్డుల పరిధిలో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణంతో పాటు వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రణాళికా బద్ధంగా వార్డుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగరాజు, మోహన్‌రాం, ఆంజనేయగుడి ఛైర్మన్ కుమరేష్, అధికార ప్రతినిధి ఇంతియాజ్, సలహాదారు ఆర్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ల జాబితా తయారీకి ఆదేశాలు - ఆర్డీఓ శివయ్య

కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఎన్నికల కమీషన్ ఆదేశాలతో ఓటర్ల జాబితాలను పకడ్బందీగా రూపొందించేందుకు తగు ఆదేశాలు ఇచ్చినట్లు ఆర్డీఓ శివయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పక్షాల నేతలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నియోజకవర్గంఓ 62737కుటుంబాలకు గాను 5058కుటుంబాలను పరిశీలించినట్లు తెలిపారు. ఆగస్టు 21నాటికి పరిశీలన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు. దీనిపై ఆర్డీఓ స్పందించి తహశీల్దార్‌లు, బిఎల్ఓలు, బిఎల్ఎలతో సమావేశాలను మండలాల్లో నిర్వహించి తగు ఆదేశాలు జారకీ చేస్తామన్నారు. ఈఏడాది జనవరి –జూలై నెలల మధ్య జరిగిన ఓటర్ల నమోదు, తొలగింపుల జాబితాను ఇవ్వాలని కోరగా అందుకు ఆర్డీఓ అంగీకరించారు. సమావేశంలో తహశీల్దార్లు పార్వతి, గుర్రప్ప, మురళి, నరసింహులు, వివిధ పార్టీల నేతలు గౌనివారి శ్రీనివాసులు, ప్రేమ్‌కుమార్, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ పరిశ్రమలో రాయిపడి కార్మికుడి మృతి

కుప్పంరూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

కుప్పం మున్సిపల్ పరిధి తంబిగానిపల్లి వద్దగల ఓ గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఓ కార్మికుడిపై రాయిమీద పడడంతో అతను మృతి చెందిన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. ఈసంఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. బీహార్ రాష్ట్రం ఫుల్‌వారియా గ్రామంకు చెందిన సుశీల్‌కుమార్ (23) అనే యువకుడు స్థానిక తంబిగానిపల్లి వద్ద గల ఓ గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి ఫ్యాక్టరీలో అతను పనిచేస్తుండగా రాయి అతని తలపై పడిందన్నారు. దీంతో తీవ్రంగా గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడన్నారు. మృతదేహంకు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైద్యఆరోగ్యశాఖ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

శాంతిపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య, ఆరోగ్యశాఖలో అమలు చేస్తున్న పథకాలు, యాప్‌లపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గణాంకాల అధికారి జార్జ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పిహెచ్‌సిలో డా॥ వ ంశీకృష్ణ అధ్వర్యంలో జరిగిన ఆశాడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ గుణశేఖర్ మాట్లాడుతూ మిషన్ ఇంద్రధనుస్సు, తల్లిపాల వారోత్సవాలు, నులిపురుగుల దినోత్సవం, ఇ –ఆశ యాప్, యు–విన్ యాప్, కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో డిపిఎంఓ కృష్ణ, సిహెచ్ఓ లతీఫ్ ఖాన్, సూపర్‌వైజర్లు కోదండపాణి, శశికళ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

గణనాధుని సన్నిధిలో పూతలపట్టు ఎమ్మెల్యే

కాణిపాకం, ఆగస్టు 1 ప్రభాతవార్త:

పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు మంగళవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆయనకు వేద మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను,ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, సూపరెండెంట్ రంగస్వామి,టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సురేష్, ఐరాల తహసీల్దార్ సుశీల, స్థానిక ఎంపీటీసీ సుధీర్, వైకాపా నాయకులు చిన్నారెడ్డి, మూర్తి, గోపీనాథన్ తదితరులు పాల్గొన్నారు.

అద్దాలమండపం నిర్మాణ పనుల పరిశీలన

కాణిపాకం దేవస్థానం ప్రధాన ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అద్దాలమండపం నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు పరిశీలించారు. కాణిపాకం స్వామివారి దర్శనానంతరం ఈపనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు.

ఘనంగా మాజీ మంత్రి గల్లా అరుణ జన్మదిన వేడుకలు

కాణిపాకం, ఆగస్టు 1 ప్రభాతవార్త:

మాజీ మంత్రి గల్లా అరుణకుమారి జన్మదిన వేడుకలను మంగళవారం కాణిపాకంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. కె.మురళీమోహన్ యువసేన ఆధ్వర్యంలో ఈవేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక పాత సంతగేటు వద్ద టీడీపీ నాయకులు బారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లత, స్థానిక మాజీ సర్పంచ్ మధుసూధన్‌నాయుడు, మండల టీడీపీ నాయకులు బాబునాయుడు, ఎస్.శేషాద్రినాయుడు,నవీన్, సతీష్, భాస్కర్ యాదవ్, అగరంపల్లె మధు, దొరబాబు, శీనలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ద్రవిడ వర్సిటీలో సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త

ద్రవిడ వర్సిటీలో సిఎం వైఎస్ జగనో మ్హన్‌రెడ్డి చిత్రపటానికి వర్సిటీ బోధనా సిబ్బంది పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రెక్టార్ అనురాధ, రిజిస్ట్రార్ డా॥ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని వర్సిటీల్లో పనిచేస్తున్న అధ్యాపకుల రిటైర్మెంట్ వయసు 62నుంచి 65 ఏళ్లకు పెంచడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అధ్యాపకులకు మూడేళ్లపాటు పదవీ విరమణ వయసు పెంచడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. సిపిఎస్ రద్దు చేసి జిపిఎస్ సీ్కము అమలు చేయడం వంటి నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ద్రవిడ వర్సిటీకి 52నాన్ టీచింగ్ పర్మినెంట్ ఉద్యోగాలు ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి థ్యాంకూ సిఎం సార్ అంటూ నినాదాలు చేశారు. కార్య క్రమంలో హెచ్ఓడిలు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

అధికారుల తీరుపై ఎంపీపీ ఆగ్రహం

– సమావేశానికి రాని అధికారులకు నోటీసులు పంపుతాం ః ఎంపీపీ

వెంకటగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీపీ తమ్మిరెడ్డి తనూజరెడ్డి తెలిపారు. వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానిక మండల పరిషత్ సమావేశాలకు అధికారులు హాజరు కాకపోతే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ఆందోళన చెందారు. తహసీల్దారు సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తహసీల్దారు సమావేశానికి ఆలస్యంగా వచ్చారు. జగనన్న లేఅవుట్‌లలో ఇచ్చిన ఇంటి స్థలాలు అటవీ శాఖ వారు తమను ఇబ్బంది పెడుతున్నట్లు అమ్మపాళెం సర్పంచ్ మస్తాన్‌యాదవ్ తెలిపారు. అటవీశాఖ వారు ఇద్దరు సంయుక్తంగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి,మండలపరిషత్‌ఉపాధ్యక్షులుసుధాకర్, పెంచలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కూలే స్థితిలో విద్యుత్ స్తంభాలు - భయాందోళనలో ప్రజలు

బాలాయపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

మండలంలోని జయంపు గ్రామ పంచాయతీ హరిజనవాడలోని కూలే స్థితిలో కరెంటు స్తంభాలు ఉండడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. కరెంటు స్తంభాలు కూలే స్థితిలో ఉండడంతో ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. కరెంటు స్తంభాలపై ఉన్న కంకర లేచిపోయిన ఇనుపరాడ్డు పైకి కనిపిస్తున్నాయి. ఈ స్తంభాలు ఎప్పుడు పైన పడుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పలు మార్లు అర్జీల రూపంలో అధికారులకు ఇచ్చినా పట్టించుకోలేదని ఆందోళన చెందారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కొత్త స్తంభాలు వేయించాలని స్థానికులు కోరుతున్నారు.

పోలేరమ్మ జాతర రాష్ట్ర పండుగగా గుర్తించడం గొప్ప వరం

– పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు

వెంకటగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

గ్రామశక్తి పోలేరమ్మ జాతరను సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షించదగ్గ విషయమని పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు తెలిపారు. వెంకటగిరి పట్టణం 24వ వార్డులోని పోలేరమ్మ గుడి వద్ద జాతరను రామ్‌కుమార్‌రెడ్డి సూచన మేరకు సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పూజలు నిర్వహించారు. వెంకటేశ్వరరావు ఎన్నో దశాబ్దాల నుండి పోలేరమ్మ జాతర వైభవంగా జరుగుతున్నట్లు చెప్పారు. జనార్ధన్‌రెడ్డి సీఎంగా ఉండగా జాతరను 1992లో దేవాదాయ ధర్మాదాయ శాఖలో కలిపారన్నారు. వైసీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ మాట్లాడుతూ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, వైసీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, మురళీకృష్ణ, లక్ష్మనేని కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పూజారిలక్ష్మీ, ధనియాల రాధా, నారి శేఖర్, కళ్యాణి శ్రీనివాసులు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై చర్యలు

– కమిషనర్ వెంకటరామయ్య

వెంకటగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

విధులు సక్రమంగా నిర్వహించని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెంకటరామయ్య హెచ్చరించారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో ఆయన సమావేశం నిర్వహించారు. సచివాలయాలకు సమయానికి వచ్చి విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఇంటి పన్నులు, కొళాయి పన్నులు వంటి వాటిని వసూలు చేయాలని సూచించారు. సెలవు పెట్టకుండా విధులకు హాజరు కావాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు బదిలీలు కూడా ఉంటాయన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.

మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన సీఐటియు నాయకులు

వెంకటగిరి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

మున్సిపల్ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్క రించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని సీఐటియు కార్యదర్శి వడ్డిపల్లి చెంగయ్య హెచ్చరించారు. వెంకట గిరి మున్సిపల్ కార్యాలయం వద్ద డిమాండ్ సాధనకు ధర్నా చేశారు. కాంట్రాక్టు పద్ధతుల్లో పని చేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. పెంచిన జీతాల ను వెంటనే ఇవ్వాలని కోరారు. ధర్నాలు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

పేదల కోటాకు టోకరా

కోట, ఆగస్టు 1 ప్రభాతవార్త

పౌర సరఫరాల దుకాణం ద్వారా బియ్యం కార్డుదారులకు ప్రతి నెలా సరఫరా చేసే కందిపప్పుపై నీలినీడలు కమ్ముకున్నాయి. గత ఏడాది నుంచి సగంమందికి ఇచ్చినా మూడు నెలలుగా పూర్తిగా పంపిణీ నిలిచిపోయింది. బహిరంగ మార్కెట్‌లో ధర పెరిగిన కారణంగా ప్రభుత్వం ఇచ్చే రాయితీ కందిపప్పులు ఎప్పుడిస్తారని కార్డుదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆగస్టు నెల కోటాలోనూ కందిపప్పు రాలేదు. దీంతో ఈ నెలలోనూ పేద కుటుంబాలకు నిరాశా మిగలనుంది. ఇప్పటికే పెరిగిన ధరల నేపథ్యంలో కూరగాయలు కొనుగోలు చేయడం పేదలకు భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో కందిపప్పు సరఫరా నిలిపేయడంపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకొని కందిపప్పు సరఫరా చేయాలని కోరుతున్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి

నాయుడుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త

నాయుడుపేట మున్సిపల్ కార్యాలయాన్ని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్య కార్మికులు ముట్ట డించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విస్మరించారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీత్యాగరాజస్వామి 61వ ఆరాధన మహోత్సవాలు

నాయుడుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త

నాయుడుపేట పట్టణంలోని నాయీబ్రాహ్మణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ వాగ్గేయకారులు, కర్ణాటక సంగీత త్రిమూర్తులలో ఒకరైన శ్రీత్యాగరాజస్వామి 61వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పిళ్లారిగుడి వద్ద నుంచి త్యాగరాజస్వామి చిత్రపటాన్ని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పట్టణ పురవీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహనమణ సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంట కాలువ పరిశీలించిన టిడిపి నాయకులు

కోట, ఆగస్టు 1 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ కోటలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి స్థానిక తెలుగుదేశం నాయకులు జలీల్ అహ్మద్, ఎంపిటిసి సభ్యులు దారా సురేష్, షేక్ షంషుద్దిన్ పరిశీలించారు. ఇటీవల పంట కాలువల పూడ్చివేతపై టీడీపీ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు పంట కాలువ పూడ్చివేతపై పరిశీలన చేశారు.

అమ్మపాలే అమృతం : సిడిపిఓ

కోట,ఆగస్టు 1 ప్రభాతవార్త

సంపూర్ణ ఆరోగ్యవంతులైన శిశువులే దేశానికి సంప దని అలాంటి శిశువులకు జన్మనివ్వాలంటే గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలని కోట ఐసిడిఎస్ సిడిపిఒ మునికుమారి చెప్పారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆమె కోటలో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణి తాను తినే ఆహారంతోనే ఆమె గర్భంలో శిశువు ఎదుగుతుంది. అందుకే రోజూ సాధారణంగా కన్నా రెండితులు సమతుల పోషకాహారం తీసుకొవాలన్నారు లేకపోతే పుట్టబోయే బిడ్డ బలహీనంగా ,బుద్ధ మాంద్యానికి అనార్యోగానికి గురయ్యే అకాశం ఉందన్నారు.తొలి ఆర్నెల్లు శిశువుకు తల్లి పాల్వివాలి, సంపూర్ణహారం చనుపాలు, ఉత్పత్తి బిడ్డ పాలు తాగడంపై ఆధారపడి ఉంటుందన్నారు. తల్లి నుంచి బిడ్డ ఎంత ఎక్కువగా పాలు తాగగల్గితే అన్ని పాలు ఉత్పత్తి అవుతాయన్నారు. ఆర్నెల్ల వరకు తల్లి పాలే తాగడం వల్ల శిశు మరణాలు తగ్గుతాయన్నారు.పిల్లలు శారీరకంగా ,మానసికంగా అభివృద్ధి చెందుతారని ఆమె పేర్కొన్నారు.మండలంలోని అన్ని కేంద్రాల్లో తల్లి పాలు వారోత్సవాలు జరిగాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కవిత,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటలో 98 శాతం వైఎస్సార్ పింఛన్ పంపిణీ

కోట,ఆగస్టు 1 ప్రభాతవార్త

వైఎస్సార్ ఫించన్ కానుక కోట మండలంలో మంగళవారం 98.8శాతం పూర్తి చేసినట్లు ఎంపిడిఒ మారెళ్ల భవానీ తెలిపారు.ఉధయం 6గంటలకే వలంటీర్లు ఇంటింటికి వేళ్లి లబ్దిదారలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అక్కడక్కడ సర్వర్ సమస్య వచ్చినప్పుటికీ సకాలంలో అందరికి పంపిణీ చేయడం పూర్తియందన్నారు. మండలంలో ఏడు వేల మందికి గాను కోటి,80లక్షాల రూపాయాలను ప్రభుత్వం నగదను అంద చేసిందన్నారు.

ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర

ఓజిలి, ఆగష్టు 1, ప్రభాతవార్త

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, యువతలోని ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, దేశ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దా లన్న సంకల్పంతో ఆడుదాం ఆంధ్రా క్రీడలను కార్యక్రమా న్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని విద్యా శాఖ అధికారిని శైలజా అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం సమావేశం మంగళవారం విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈఓ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం సబంధించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ శివరామ సుబ్బయ్య, ఎంపిడిఒ రజనీకాంత్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో 17 సంవత్సరాల వయసు నుంచి 25 సంవత్సరాల లోపల గల యువతీ యువకులకు వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో, క్రికెట్ ఆటల పోటీలు నిర్వహిస్తారని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని క్రీడాకారులు సచివాలయం సెక్రటరీ దగ్గర రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ రజనీకాంత్, తహశీల్దార్ శివరాం సుబ్బయ్య, విద్యా శాఖ అధికారిని శైలజా, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిడి, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం

కోట

ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

తొట్టంబేడు, ఆగస్టు 1 ప్రభాతవార్త

2023 ఉపాధ్యాయ సాధారణ బదిలీల్లో కొత్త పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు మరియు ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన ఉనన్నత పాఠశాలల్లోని ప్లస్ పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు గత రెండు నెలలుగా ప్రభుత్వం వేతనాలు ఇవ్వడం లేదని దీంతో వారు పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపిటిఎఫ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బి.మురళీకృష్ణ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వేతనాలు లేకపోవడంతో వారు బ్యాంకుల్లోతీసుకున్న రుణాలకు ఈఎంఐలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. ఆగస్టు నెలలో కూడా ఆరోతేదీలోపు కొత్తగా పాఠశాలలో చేరిన ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్ అప్‌డేట్ చేయకపోతే ఈనెల కూడా జీతాలు ఉండవు కాబట్టి ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఆగస్టు 5వ తేదీన అన్ని మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించనున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి వెంకటగిరి రహదారిలోని ఇలగనూరు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు.రూరల్ సిఐ అజయ్‌కుమార్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.వెంకటగిరి పట్టణంలోని అక్బర్ నివాస్ కండ్రిగకు చెందిన నాగయ్య(55) అనిల్‌కుమార్(36) ఇద్దరుమామా అల్లుళ్ళు. వీరు తమ కుటుంబాలను ఐస్‌క్రీమ్ అమ్ముకుంటూ జీవనం గడుపుతున్నారు.సోమవారం ఉదయం నుంచి వ్యాపారం సాగించుకుంటూ తిరుగు పయనమయ్యారు. మండలంలోని ఇనగలూరు వద్ద నెల్లూరు వైపు వెళుతున్న కారు ఐస్ క్రీం బడిని వెనుక నుంచి ఢీకొంది. ఇద్దరికి గాయాలు తగలటంతో వారిని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వివరించారు.

పైడికొండలకు నివాళి:

శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త

దివంగత నేత మాజీ దేవాదాయశాఖ మంత్రి,బిజెపి నాయకుడు పైడికొండల మాణిక్యాలరావు వర్ధంతిని మంగళవారం శ్రీకాళహస్తి బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పాతనెల్లూరు బస్టాండు వద్ద పట్టణ బిజెపి నాయకుడు గరికపాటి రమేష్‌బాబు సారధ్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానంకు వచ్చే భక్తులకు బస సదుపాయం కోసం రూ.12కోట్లతో లోబావిలో 125గదుల నిర్మాణానికి మంజూరు చేసిన మాణిక్యాల రావు శ్రీకాళహస్తి నాయకుడు కోలా ఆనంద్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగే వాడని వివరించారు.ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, శైలజ, గోపాల్, వెంకటేశ్వర్లు, గోపాల్, వాసుయాదవ్, ఎస్‌వి రమణ,పి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

అంకాళమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్),ఆగస్టు 1 ప్రభాతవార్త

మండలంలోని నచ్చనేరి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ దేవత అంకాళమ్మ ఆలయానికి అదే మండలం దుర్గిపేరికి చెందిన భక్తులు భూరి విరాళాన్ని అందించారు. మంగళవారం విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందించారు. దుర్గిపేరికి చెందిన కైలాసం పద్మనాభరెడ్డి వెంకటమ్మల జ్ఞాపకార్థం కుమారులు కైలాసం జనార్ధన్‌రెడ్డి,కైలాసం త్రినాథ్‌రెడ్డి, కైలాసం జయశంకర్‌రెడ్డి,కైలాసం బాబురెడ్డిలు విరాళం అందించారు.ఆలయానికి రూ.2లక్షల 2వేల 116లు అందించారు.ఈ కార్యక్రమాల్లో కైలాసం గోపాల్‌రెడ్డి, కైలాసం రామచంద్రారెడ్డి, తిగుంట చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

శివయ్య సన్నిధిలో సూళ్ళూరుపేట ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం తిరుపతిజిల్లా సూళ్ళూరుపేట ఎంఎల్‌ఏ కలివేటి సంజీవయ్య కుటుంబసభ్యులతో విచ్చేశారు. ఆయనకు ఆలయంలోని దక్షిణగోపురం వద్ద ఆల యాధికారులు స్వాగతం పలికారు. ఈసందర్భం గా ఆలయంలోని స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించు కున్నారు. అనంతరం దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామిఅమ్మవార్ల తీర్థప్రసాదాలను అందించి వేదపండి తుల ఆశీర్వచనాలనుఅందించారు.దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించిన వారిలో ఆలయాధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

-బొజ్జలసుధీర్‌రెడ్డి

తొట్టంబేడు, ఆగస్టు 1 ప్రభాతవార్త

ఈనెల 5వతేదీన తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు శ్రీకాళహస్తి పర్యటనను విజయంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా మంగళ వారం పార్టీ కార్యాయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి మాజీ ఎంఎల్‌ఏ ఎస్సీ వీనాయుడు, తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహాయాదవ్, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉషలు విచ్చేశారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన ఉదయం నారాచంద్రబాబునాయుడు 9గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. అక్కడ నుంచి ఏర్పేడుకు చేరుకుని శ్రీకాళహస్తి ఎపిసీడ్స్ కూడలి వద్దకు చేరుకుంటారని ఇక్కడ నుంచి తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు బైక్‌ర్యాలీతో భారీ స్వాగతం చెప్పనున్నట్లు తెలిపారు. 14రోజుల పాటు రాయలసీమ, కోస్తా జిల్లాల్లో పర్యటించనున్నారన్నారు. ముందుగా బాలాజీరిజర్వాయర్ పరిశీలన చేస్తారని అక్కడ రైతులతో సమీక్షా సమావేశం ఉంటుందని రాయలసీమలో ప్రాజెక్టులు పూర్తిచేయాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. రాయలసీమ తూర్పుప్రాంతంలో ఉన్న గాలేరునగరి, ఎస్ఎస్ కెనాల్, బాలాజీరిజర్వాయర్, మల్లిమడుగు తదితర ప్రాజెక్టులపూర్తి చంద్రబాబునాయుడు వల్లనే అవుతుందన్నారు. భారీ ర్యాలీ అనంతరం స్థానిక బేరివారి మండపం వద్ద బహిరంగసభ ఉంటుందన్నారు. సుమారు 30వేలమందికి పైగా సభకు హాజరయ్యేవిధంగా ప్రణాళిక రూపకల్పన చేస్తున్నామన్నారు. అంతేకాకుండా స్థానిక ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఏర్పేడు, రేణిగుంట, శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో ఏఏ ప్రాంతాల్లో అవినీతి అక్రమాలు, ఆక్రమణలు చేశారో వాటిని పరిశీలించనున్నట్లు వివరించారు. మాజీ ఎంఎల్‌ఏ ఎస్సీ వీనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తికావాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 5న జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని కోరారు. తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహాయాదవ్ మాట్లాడుతూ అటు రాష్ట్రంలోనే కాకుండా ముఖ్యంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతోందన్నారు. ఎక్కడా లేని విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ అవినీతి అడ్డాగా పుణ్యక్షేత్రాన్ని మార్చివేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న 164 ప్రాజెక్టులు పూర్తికావాలంటే చంద్రబాబునాయు డును ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలే బుద్ధిచెప్తారన్నారు. రేణిగుంట మండలం గాజులమండ్యంలో ఉన్న చక్కెర ఫ్యాక్టరీని అధికారపార్టీ నాయకులు వాటాలు వేసి పంచుకునేందుకుచూస్తున్నారనిధ్వజమెత్తారు.ఇక్కడపర్యటనఅనంతరంనెల్లూరుకుపయనమవుతామన్నారు.

వైస్ సర్పంచ్ కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి

నగరి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన వైసీపీ పార్టీ నాయకుడు, వైస్ సర్పంచ్ వెంకటేష్ మృతదేహానికి మంత్రి రోజా మంగళవారం నివాళులర్పించారు. ఉదయం వెంకటేష్ స్వగృహం వద్ద అతని మృతదేహంపై పూలండలను ఉంచిన ఆమె కన్నీటి పర్యంతమైన మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. తండ్రి కోసం విలపిస్తున్నచిన్నారులను చూసి ఆమె కూడా కళ్లు చెమర్చారు. పార్టీ తరపున అండగా ఉంటామంటూ వారికి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట ఎంపీపీ భార్గవి, ఆర్‌బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, మున్సిపల్, మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి చికిత్సను ఆరోగ్యశ్రీలో నమోదు చేయండి

- డీసీహెచ్‌ఎస్ బీసీకే నాయక్

నగరి, ఆగస్టు 1 ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్యశాలలో ప్రతి చికిత్సను ఆరోగ్యశ్రీలో నమోదు చేయండని డీసీహెచ్‌ఎస్ బీసీకే నాయక్‌అన్నారు. మంగళవారం ఏరియా ఆస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు. ప్రతి వార్డులోను పర్యటించి పేషెంట్లను వైద్యసేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ల్యాబ్, ఆక్సిజన్, ప్లాంటును పరిశీలించారు. ఆస్పత్రిలో పారిశుధ్యం ఉన్న తీరుపై ప్రత్యేక పరిశీలన చేపట్టారు. అనంతరం వైద్యులతో ఆయన సమావేశమయ్యారు. ఆస్పత్రిలో చేపడుతన్న వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు, కాన్పులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే పేషెంట్లను అన్ని వేళల్లోను వైద్యం అందుబాటులో ఉండాలని ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి, ఆర్‌ఎంవో ఆర్.వి.మంజుల,పార్మాసీ సూపర్‌వైజర్ ఏ.వి.ప్రసాద్, వైద్యులు రాజశేఖర్, కార్తీక్, ఉష,ప్రవీణ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజరత్నం, ఆఫీస్ సూపరింటెండెంట్ సందీప్, హెడ్ నర్సు ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

తిరుపతిలో అభివృద్ధి జరిగిందంటే..అది వైసిపి పాలనలోనే

-అభివృద్ధిని చూసి ఓర్వలేక దొంగ నాటకాలకు తెరలేపారు

-ప్రతిపక్ష నేతలపై కట్టాగోపి యాదవ్ మండిపాటు

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఆగస్టు 1 ప్రభాతవార్త: తిరుపతి నగరంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ఎప్పుడూ జరగనంత అభివృద్ధి కేవలం నాలుగేళ్ల తమ వైసిపి పాలనలో మాత్రమే జరిగిందని ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కట్టా గోపియాదవ్ అన్నారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తిరుపతి నగర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని యూనివర్సిటీలో ప్రస్తుతం వాడుకలో ఉన్న రెండు రోడ్లను 80 అడుగుల రోడ్లుగా వెడల్పు చేయడం ప్రతిపక్ష (బిజెపి,టిడిపి,జనసేన) నేతలకు తప్పుగా కనిపిస్తోందా అని ప్రశ్నించారు.2019 ఎన్నికలకు ముందు టిడిపి,బిజెపి,జనసేన నాయకులు తిరుపతిని మాస్టర్ ప్లాన్ ద్వారా మరో సింగపూర్‌లా తయారు చేస్తామని చెప్పి జీఓ నెం112ను విడుదల చేసి,ఇప్పుడు మా నాయకులు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక యూనివర్సిటీ విద్యార్థులకు ఆటంకం కలిగిస్తున్నామని దొంగ నాటకాలకు తెరలేపారని మండిపడ్డారు.తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు జేజేలు పలుకుతున్నారు.మీ కుయుక్తులను ప్రజలు నమ్మరని,మీ మూడు పార్టీలను ప్రజలు ఛీకొట్టి తరిమి కొట్టడమే ఇక మిగిలిందన్నారు.గతంలో వాజ్‌పాయి హయాంలో జాతీయ రహదారులు వేస్తుంటే కాంగ్రెస్ వ్యతిరేకించడం వల్లే..నేడు ఆ పార్టీకి ఈ దుస్థితి కలిగింది.ఇప్పుడు తమ ప్రభుత్వంలో రాష్ట్రంలో,అలాగే ముఖ్యంగా తిరుపతిలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకుని చరిత్ర హీనులు కాకండని హితవు పలికారు.ఈ సమావేశంలో వైసిపి నాయకులు కృష్ణమూర్తి,బాలసుబ్రహ్మణ్యం, బాలాజి,వెంకటేశ్వర్లు,ధనశేఖర్,కుమార్ పాల్గొన్నారు.

అరుణకుమారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గాలి భానుప్రకాష్

నగరి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

మాజీ మంత్రి గల్లా అరుణకుమారి మంగళవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పాల్గొని ఆమెని కలసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గాలి భానుప్రకాష్‌తో పాటు తదితర నాయకులు ఉన్నారు.

స్విమ్స్ - శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ కోర్సులో అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం

తిరుపతి టౌన్, ఆగష్టు 1, ప్రభాతవార్త

స్విమ్స్ యూనివర్సిటీ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ కోర్సు నందు 2023 - 24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది. నీట్ ఎంట్రన్స్ ద్వారా ర్యాంకులను సాధించిన విద్యార్థులు స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ కోర్సులో ప్రవేశం పొందారు. తిరుపతికి చెందిన విద్యార్థిని కమటం లీనా సాయి జాతీయ స్థాయిలో 15063 ర్యాంకు సాధించి మొదటి అడ్మిషన్ పొందారు. అలాగే మహారాష్ట్ర రాష్ట్రమునకు చెందిన విద్యార్థిని లంకల్వాండే కేటకి కైలాస్ 102639 ర్యాంక్ సాధించి రెండవ అడ్మిషన్ పొందారు. టిటిడి జేఈఓ, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి (ఎఫ్ఎసి) సదాభార్గవి మొదటి, రెండవ అడ్మిషన్స్ ఆర్డర్ పత్రాలను విద్యార్థినిలకు అందజేసారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదా భార్గవి మాట్లాడుతూ ఆలిండియా కోట ద్వారా శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలకు కేటాయించిన 26 సీట్లలో ఇద్దరు విద్యార్థినులు స్విమ్స్ ఎంబిబిఎస్, అడ్మిషన్స్ పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శరణ్ బి. సింగ్, డిప్యూటీ డైరెక్టర్ డివి దిలీప్ కుమార్, కొబాకు భూపాల్ పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తేనే మహిళలు ఆదరణ

వడమాలపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలకు ఆదరణ, పలు పథకాలు అందుతాయని చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి యాళ్ళ లక్ష్మిప్రసన్న పేర్కొన్నారు. మంగళవారం తెలుగు మహిళ ఆధ్వర్యంలో చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి వడ్డిపల్లి గ్రామంలోప్రచారం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షులు రఘు, పార్లమెంట్ అధికార ప్రతినిధి ధనంజయనాయుడు, వెంకటయ్య, హేమావతి, నగరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, నాగరత్నం, గుణ భూషణమ్మ, ధనలక్ష్మి, చిత్తూరు పార్లమెంట్ ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు ఉమాపతిరావు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు మునిశేఖర్, సీనియర్‌నాయకులు సుబ్బరామయ్య, రమేష్ బాబు, వెంకటేష్, శంకర్, నవీన్ చౌదరి, జ్యోతినాథ్, మహిళలు పాల్గొన్నారు.

కోఆపరేటివ్ బ్యాంక్ ఎండిగా బాధ్యతలు చేపట్టిన శివకుమార్‌రెడ్డికి సన్మానం

తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 1, ప్రభాతవార్త

తిరుపతి కోఆపరేటివ్ బ్యాంక్ ఎండిగా బాధ్యతలు చేపట్టిన ఎ.శివకుమార్ రెడ్డికి తిరుపతి జిల్లా బిజేపి సాంస్కృతిక విభాగ అధ్యక్షులు గుండాల గోపినాథ్ రెడ్డి అభినందనలు తెలిపి, సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంక్ మేనేజరుగా తన విధిని సక్రమంగా నిర్వహించి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడ్డారు. వీరికి ఎండి ప్రమోషన్ రావడం ఆనందంగా ఉందన్నారు. బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. చంద్రారెడ్డి, కార్యాలయ కార్యదర్శి డి. వెంకటముని, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ అక్కిపల్లి మునికృష్ణయాదవ్, బిజేపి తూర్పు మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి పొన్నా విజయకుమార్, సుబ్రమణ్యం యాదవ్, దీపక్ యాదవ్, దొడ్డా రెడ్డి సుబ్బరామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, దొడ్డారెడ్డి ప్రకాష్ రెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎవరి కోసమీ మాస్టర్ ప్లాన్?

-దానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తాం -జనసేన జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్

తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 1 ప్రభాతవార్త:

పచ్చని చెట్లను,వాతావరణాన్ని కలుషితం చేసేలా..అక్షర దేవాలయాన్ని మూడు ముక్కలుగా చీల్చే విధంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసేలా,ప్రకృతిని నాశనం చేసే విధంగా ఎస్వీ యూనివర్సిటీలో నిర్మించ తలపెట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లు ఎవరి కోసమని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్ వైసిపి నేతలను ప్రశ్నించారు.మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ప్రకృతిని నాశనం చేసేలా మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఈ మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం ద్వారా ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఎస్వీ యూనివర్సిటీ చరిత్ర ఛిద్రం అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ రోడ్ల నిర్మాణం ద్వారా మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిర్మించిన అతిపెద్ద ఆడిటోరియం రూపురేఖలు కోల్పోతుందన్నారు.అలాగే వాహన రాకపోకలతో విద్యార్థులకు భద్రత లేకుండా పోతుందని వాపోయారు.అసలు ఎస్వీ యూనివర్సిటీ గుండా మూడు రహదారులు నిర్మించాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఈ రోడ్ల వలన ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తంచేశారు.ఈ పనులన్నీ వైసిపి ప్రాపకం కోసమేనని,పేరులోనే అభివృద్ధి ఉందంటూ ప్రచారం చేసుకునే అభినయ్‌రెడ్డి తక్షణం ఈ ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వీరు చేస్తున్న తప్పిదాలను ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుల దిష్టి బొమ్మలను అధికార పార్టీ నాయకులు దగ్ధం చేయడం సిగ్గుచేటన్నారు.ఎంతో ప్రతిష్ట కలిగిన ఎస్వీ యూనివర్సిటీలో రహదారుల నిర్మాణాన్ని అడ్డుకునే బాధ్యత విద్యార్థులపై కూడా ఉందన్నారు. రహదారుల నిర్మాణం చేపడితే తమ జనసేనాని పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డా॥హరిప్రసాద్ హెచ్చరించారు.

రెవెన్యూ అండదండలతో కులాల మార్పు:దళితుల భూములు హాంఫట్

ఆర్‌డిఓకు ఫిర్యాదు చేసిన దళిత సంఘాలు

శ్రీకాళహస్తి రూరల్,ఆగస్టు 1 ప్రభాతవార్త

రెవెన్యూశాఖ నిర్లక్ష్యం,అండదండలతో కొందరు బిసిలు దళితుల భూములను కొట్టేస్తూ అన్యాయం చేస్తున్నారని రికార్డులనే మార్చేసి స్వాహాచేస్తూ కొల్లగొడుతున్నారని దళిత సంఘాలు మంగళవారం ఆర్‌డిఓ కె.యస్ రామారావుకు ఫిర్యాదు చేసారు. జైభీం ఆర్మి వ్యవస్థాపకులు మాజీ ఆర్మిసైని కుడు పులిశ్రీకాంత్ పట్టణ అధ్యక్షులు రమేష్‌ల సారధ్యంలో ఆర్‌డిఓ రామారావు, తహశీల్దార్లకు వినతి పత్రాలు అందించారు.ఇందుకు నిదర్శనం శ్రీకాళహస్తి మండలం నారాయణపురం సచివాలయ పరిధిలోని గుంటకింద పల్లి సర్వే నెంబర్‌లోని 8/1లో 2.95ఎకరాలు సర్వేనెంబర్ 8/3లో 2.98 ఎకరాల ఎస్‌సిలకు ఇచ్చిన వ్యవసాయభూములను తమిళనాడు ప్రాంతానికి చెందిన ఏతూరు వెంకటేశు ఆచారి తండ్రి మునస్వామి ఆచారి ఎస్‌సి మాల కులం చెందిన వాళ్ళమని రికార్డులు సృష్టించుకొని కుటుంబసభ్యుల పేర్లతో ఒకే సిరియల్ నెంబర్‌గల పాస్ పుస్తకాలను సృష్టించుకొని నిజమైన ఎస్‌సిలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దళితుల హక్కులపై కొందరు బిసిలు రెవెన్యూ అధికారుల మద్దతుతో అన్యాయం చేస్తున్నారన్నారు. బిసిలకు రెవెన్యూశాఖ ఎస్‌సిల జాబితాల్లో చేర్చటమే కాకుండా పాఠశాలల్లో కూడా చేర్పించటం జరిగిందని దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఆర్‌డిఓకు విన్నవించారు.ఓ వైపు తమ ఆస్తులను దొంగరికార్డులు సృష్టించి ఆక్రమించుకోవటమే కాకుండా తమ ఉద్యోగాలకు కూడా ఎసరు పెడుతున్నారని దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఆర్‌డిఓకు విన్నవించారు. ఇలాగే దొంగ రెవెన్యూ సర్టిఫికేట్లతో రాబోవు రోజుల్లో దళితులకు సంబంధించిన హక్కులు మాయమౌతాయని ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా దళితుల హక్కులను కాపాడటంలో గతంలో జారి చేసిన సర్టిఫికేట్లపై సమగ్ర విచారణ జరపాలని దళితులకు న్యాయం చేయాలని కోరారు.

తిరుపతి డివిజన్

బిఎల్‌ఓలు ఓటరు వెరిఫికేషన్ చేయట్లేదు

-ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారుల నుండి సరైన స్పందన లేదు

-పారదర్శకంగా ఓటరు జాబితాను తయారు చేయాలి

- పులివర్తి సుధారెడ్డి డిమాండ్

తిరుపతిరూరల్, ఆగష్టు01 ప్రభాతవార్త:

ఓటరు వెరిఫికేషన్ బిఎల్‌ఓలు సక్రమంగా నిర్వహించకోగా, అసలు వెరిఫికేషన్‌కే రావట్లేదని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన లేదని చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం ఆర్డిఓ కనక నరసారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ ఓటరు వెరిఫికేషన్‌కు బిఎల్‌ఓలు రాకుండాను తహశీల్దార్ వచ్చాడని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులు నోటి మాట కాకుండా...ఏ విషయమైనా అధికారికంగా ఇవ్వాలన్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారుల నుండి సరైన స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. తిరుపతిరూరల్లో అత్యధికంగా ఓట్లు అవకతవకలు జరిగాయని తెలుస్తుందని, ప్రతి గ్రామంలో అధికార పార్టీ నాయకులు బిఎల్‌ఓలను బెదిరిస్తున్నారని, దీనిపై తహశీల్దార్ స్పందించడం లేదన్నారు. సాయినగర్, తిరుచానూరు పంచాయతీలలో బిఎల్‌ఓలు సహకరించడం లేదన్నారు. ఒక్కో ఇంటి నెంబర్‌తో పదుల సంఖ్యలో ఓటర్లు ఉన్నారన్నారు. అధికారులు, అధికార పార్టీ నాయకులతో కలిసి దొంగ ఓట్లు నమోదు చేసారని ఆరోపించారు. ప్రతి మండలంలో తహశీల్దార్‌లు, అధికార పార్టీ నాయకులతో తొత్తులుగా వ్యవహరిస్తున్న తీరు హాస్యాస్పదం అన్నారు.

మత్తు మీ జీవితాలను నాశనం చేస్తుంది..!

తహశీల్దార్ శిరీషా

చంద్రగిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

మద్యం, సారాయి, గంజాయి వంటి మత్తు పధార్థాలను వినియోగించడం ద్వారా మీ జీవితాలను నాశనం చేస్తాయని తహశీల్దార్ శిరీషా అన్నారు. మండల పరిధిలోని శానంబట్ల పంచాయతీ, హరిజనవాడలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య మీ పిల్లల జీవితాలలో వెలుగులు నింపగలదని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. బడ

మేతబీడు భూములు పంచాయతీకి చెందేలా చూడండి

భూముల విషయమై చర్చిస్తున్న పోలీసులు,శ్రీసిటీ అధికారులు

సత్యవేడు, ఆగష్టు 1 ప్రభాతవార్త: మండలంలోని కొల్లడం గ్రామంలోని మేతబీడు భూములు, పోరంబోకు భూములు తమ గ్రామ పంచాయతీకి చెందేలా చూడాలని గ్రామస్తులు మంగళవారం శ్రీసిటీ యాజమాన్యంకు వినతి పత్రంను అందించారు. పారిశ్రామికీకరణలో భాగంగా గ్రామానికి తూర్పున ఉన్న మేతబీడు,పోరంబోకు భూములను ఏపిఐఐసి ద్వారా ప్రభుత్వం ఐదేళ్ళ క్రితమే శ్రీసిటీకి అప్పగించారు.అయితే గ్రామపెద్దల సమక్షంలో గ్రామస్తులు అక్కడి మేతబీడు భూముల్లో దుక్కిదున్నడానికి ప్రవేశించారు. సమాచారం అందుకున్న శ్రీసిటీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భానుప్రకాష్ రెడ్డి, శ్రీసిటీ భద్రతాధికారి రమేష్‌లు, శ్రీసిటీ డిఎస్పీ జగదీష్ నాయక్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను ఆరా తీశారు.తమ గ్రామ పంచాయితీలోని 33 ఎకరాల మేతబీడు భూములను ప్రజాభిప్రాయ సేకరణ జరుపకనే ఏపిఐఐసి శ్రీసిటీకి అప్పగించిందని, గ్రామస్తుల అవసరాల దృష్ట్యా ఆ భూములను తిరిగి పంచాయతీకి అప్పగించేలా శ్రీసిటీ యాజమాన్యం చూడాలని గ్రామపెద్ద నిరంజన్‌రెడ్డి కోరారు.అయితే ఈ అంశంపై భానుప్రకాష్‌రెడ్డి స్పందిస్తూ శ్రీసిటీ పరిధిలోని 17 గ్రామాల్లో మేతబీడు,పోరంబోకు భూములను 2017లో ఏపిఐఐసి ద్వారా ఎలా తీసుకున్నామో ఇక్కడ కూడా అలానే తీసుకున్నామన్నారు. అప్పుడు కూడా ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ఈతంతు ఏపిఐఐసి పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇందుకోసం ప్రభుత్వ నిర్ధేశించిన సొమ్మును కూడా శ్రీసిటీ యాజమాన్యం చెల్లించడం జరిగిందన్నారు. గ్రామస్తులు ప్రస్తుతం లేవనెత్తిన సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకుని వెళ్ళి చర్యలు చేపడుతామన్నారు. ఈక్రమంలో పలువురికి ఇక్కడ పట్టాలు ఉన్నట్లు గ్రామస్తులు తెలుపగా, పట్టాలు ఉన్నవారు తమకు పట్టాపాస్‌బుక్, నఖలు అందిస్తే రెవిన్యూ అధికారుల ద్వారా పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. అయితే ట్రాక్టర్‌లతో మేతబీడు భూముల్లో దుక్కిదున్ని నిరసన చేపట్టాలనుకున్న గ్రామస్తుల నిరసనకు పోలీసు అధికారుల రంగ ప్రవేశంతో బ్రేక్ పడింది.ఈకార్యక్రమంలో ప్రవీణ్ కుమార్‌రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

రమేష్‌బాబు ఇన్...బాలాజి నాయక్ అవుట్

నేడు కొత్త కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ

రమేష్‌బాబు, బాలాజి నాయక్

శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి మున్సిపల్ రెగ్యూలర్ కమిషనర్‌గా నేడు రమేష్‌బాబు బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం అందింది. రెండేళ్ళ పాటు ఇక్కడ మండల పరిషత్‌కు చెందిన బాలాజి నాయక్ కమిషనర్‌గా డెప్యూటేషన్‌మీద పని చేసారు.ఆయన డెప్యూటేషన్ కాలం ఈ నెల 4తో ముగుస్తుంది.ఈ నేపధ్యంలో ఆయన స్థానంలో రెగ్యూలర్ కమిషనర్‌ను నియమించాలని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ మేరకు ఆయన రాతమూలకంగా ప్రభుత్వానికి కోరారు.దాంతో గతంలో ఇక్కడ పని చేసిన అనుభవం ఉన్న కమిషనర్ రమేష్‌బాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. ఆయన శ్రీకాళహస్తి కమిషనర్‌గా రెండవ సారి బాధ్యతలు స్వీకరించనున్నారు.

బాలాజి హయాంలో అభివృద్ధి:

శ్రీకాళహస్తి మున్సిపాలిటికి ఎన్నికలు జరగలేదు. కారణం ఇక్కడ పంచాయతీల విలీనానికి సంబంధించి సమస్య కోర్టు లో పెండింగ్ ఉంది.దానిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టించుకోలేదు. దాంతో రాష్ట్రమంతా మున్సిపాలిటిలు,కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగి ప్రజా ప్రతినిధులు కౌన్సిల్ ఏర్పడింది. కానీ శ్రీకాళహస్తికి మాత్రం ఎన్నికలు జరగలేదు,దాంతో ప్రత్యేకాధికారిపాలనే శరణ్యమైంది. అంతేకాక అధికార పార్టీకి అనుకూలంగా పని చేసే అధికారి కోసం అన్వేషించిన శాసనసభ్యుడు కొంత కాలం బాలాజి నాయక్‌ను డెప్యూటేషన్‌మీద రప్పించారు. బాలాజి నాయక్ రెండేళ్ల పాటు ఇక్కడ కమిషనర్‌గా పని చేసారు. ఆతని పాలనలో సమర్థవంతంగా అభివృద్ధి పనులు సాగాయి. మున్సిపాలిటికి నిధులేకున్నా సమస్యల పరిష్కారంలో ఆయన ఎంతో చొరవ చూపారు.ముఖ్యంగా 2021 ఆగస్టు 4 నుంచి ఇక్కడ రెండేళ్ల పాటు పని చేసారు.శ్రీకాళహస్తి పట్టణంలో జటిలమైన 'ఎస్‌డికె నగర్' ముంపు సమస్యను పరిష్కరించటంలో బాలాజి నాయక్ సమర్థత నిరూపించుకున్నారు. రూ.కోటితో ఏరియా ఆసుపత్రి పరిసరాలు, చెంచులక్ష్మీ కాలనీ, జూనియర్ కళాశాల ముంపును గుర్తించి సాధారణ నిధులు రూ.కోటితో వరద నీరుమళ్ళింపు కార్యక్రమాలను చేపట్టారు.అలాగే ఎస్‌డికె నగర్‌లో మరో రూ.కోటితో మరో కాలువ నిర్మించారు. అంతేకాక ఎస్‌డికె నగర్‌లో అర్థాంతరంగా ఆగిన సిమెంటు రోడ్డును రూ.కోటితో టెండర్లు పిలిచారు.కానీ పనులు చేస్తే బిల్లులు వస్తాయో రావో అనే సందిగ్ధంలో పనులు చేయలేదు.ఇక ఇంటింటికి పాలన అనే నినాదాలతో పట్టణంలోని వార్డుల్లో పాదయాత్ర చేసిన ఎంఎల్‌ఏకు అందిన ఫిర్యాదుల మేరకు సమస్యలను పరిష్కరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండు సార్లు సమర్థవంతంగా పని చేసారు.

విద్యుత్ ఉద్యోగుల పోరాటానికి ఐఎఫ్‌టియు మద్దతు

-ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ

తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 1 ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం,విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ స్పష్టం చేశారు.మంగళవారం స్థానిక నారాయణ పురంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని గత కొద్ది రోజులుగా ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నా..రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణ మన్నారు. ఓ వైపు కొత్తగా నియామకాలు జరగక, పెరుగుతున్న పని భారంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు.దీనికి తోడు ఉద్యోగభద్రత లేని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నా,ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు.ఏక సభ్య కమిషన్‌ను రద్దు చేయాలని,అలాగే పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను అమలు చేయాలని,అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డిఏలను బకాయిలతో సహా వెంటనే చెల్లించాలన్న ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు.విద్యుత్ ఉద్యోగుల పనిభారాన్ని తగ్గించాలని,కొత్త సర్వీస్ రెగ్యులేషన్స్‌ను రూపొందించడం ఆపాలని డిమాండ్ చేశారు.పిఆర్సీ 2022 వెంటనే అమలు చేసి న్యాయం చేయాలన్నారు.1999 నుండి 2004 మధ్య నియమితులైన ఉద్యోగలకు ఈపిఎఫ్ నుండి జిపిఎఫ్ చేయాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల సమస్యలపై తక్షణం స్పందించి వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణ చర్యలను మానుకోవాలని,లేని పక్షంలో ఉద్యోగులకు మద్దతుగా ఐఎఫ్‌టియు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నేటి నుంచి పురుషోత్తం మాస మహోత్సవం ప్రారంభం

తిరుపతి కార్పొరేషన్, ఆగష్టు 1 ప్రభాతవార్త : ఝులారియా పీఠ్ పురుషోత్తమ మాస మహోత్సవంలో భాగంగా 225 కుండల మహాలక్ష్మీ మహా యజ్ఞం 7 రోజులు మూడు ఆగస్టు నుంచి ప్రారంభమవుతుంది. ఈ నెల9వ తేది కళ్యాణోత్సవంని తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో నిర్వహిస్తున్నావని ఝులారియా పీఠాధిపతి గన్‌షాయామాచార్య మహారాజ్ స్వామీజీ తెలిపారు. లోకకళ్యాణార్థం తిరుపతి పుణ్య క్షేత్రంలో పురుషోత్తమ మాస మహోత్సవం మహాలక్ష్మి మహాయాగంను నిర్వహిస్తున్నట్లు ఉత్తర భారత దేశానికి చెందిన ఝులారియా పీఠాధిపతి గన్‌షాయామాచార్య మహారాజ్ స్వామీజీ పేర్కొన్నారు. తిరుపతి డిబిఆర్ రోడ్డుని, శ్రీ కన్వెన్షన్ ఎదురుగా ఏర్పాటు చేసిన యాగశాలలో జరిగిన సమావేశంలో అనంత్ శ్రీ విభూషిత్ జగద్గురువులు శ్రీ రామాను జాచార్య శ్రీ ఝులారియ పీఠాధీశ్వరుడు శ్రీశ్రీ 1008 పరమపూజ్య స్వామీజీ శ్రీఘన్ షాయామాచార్య మహారాజ్ స్వామీజీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఈ నెల 3వ తేది నుండి 9వ తేది వరకు పురుషోత్తమమాస మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుప్పల గిరిధర్ కుమార్ ఆర్గనైజర్, మీడియా కోఆర్డినేటర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

భగవంతుని కృపతో భక్తుల సేవకు

-టిటిడి ఎక్స్‌అఫిషియోసభ్యుడు కరికాలవలవన్

తిరుమల,ఆగస్టు 1ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి ఆశీస్సులతోనే భక్తులకు సేవచేసుకునే భాగ్యం లభించిందని రాష్ట్రదేవాదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి,టిటిడి బోర్డు ఎక్స్‌అఫిషియో సభ్యుడు కరికాలవలవన్ తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన తిరుమలేశునికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టిటిడి బోర్డు ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా నియమితులైన కరికాలవలవన్ మంగళవారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు.

శ్రీవారి ఆశీస్సులందుకున్నాం

తిరుమల.ఆగస్టు 1 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నామని విశ్రాంత ఐజి జొన్నలగడ్డ ప్రభాకర్‌రావు, పంచాయతిరాజ్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు వై.రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య తన అనుచరులతో మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వీరికి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అసభ్యంగా ప్రవర్తించిన యువకునిపై కేసు

తిరుపతి క్రైం, ఆగష్టు 1 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి దిశ ఎస్ఓఎస్ కాల్స్ వచ్చిన వెంటనే విధి నిర్వహణలో ఉన్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, తక్షణమే బాధితులను కాపాడి, వారికి అండగా నిలబడాలని ఇప్పటికే తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులకు, సిబ్బందికి కచ్చితమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. అందులో భాగంగా సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోవడానికి అత్యాధునిక సదుపాయాలు గల వాహనాలను సమకూర్చి రక్షక్, బ్లూ కోల్ట్స్, హైవే మొబైల్స్‌లను కూడా సాధారణ విధులతో పాటు అదనంగా దిశ ఎస్ఓఎస్ కాల్స్‌కి అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలని ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. వారి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం తూచా తప్పకుండా పాటిస్తూ కాల్స్ వచ్చిన నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సేవలను అత్యున్నత స్థాయిలో బాధితులకు అందిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు శ్రీ సిటీలోని మోపరపల్లికి చెందిన మైనర్ బాలిక సోమవారం సాయంత్రం నీళ్ల కోసం బావి దగ్గరకు వెళ్లింది. అదే గ్రామానికి చెందిన రాకేష్ ఒంటరిగా వెళ్తున్న బాలికపై అఘాయిత్యానికి పాల్పడ బోయాడు. రాకేష్ భారి నుండి తప్పించుకున్న బాలిక ఇంటికెళ్లి జరిగిన సంఘటన గురించి తల్లిదండ్రులకు తెలిపింది. వెంటనే బాలిక తండ్రి దిశ ఎస్ఓఎస్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. నిముషాల వ్యవధిలో మోపరపల్లిలో ఉన్న బాలిక ఇంటికి దిశ పోలీసులు చేరుకున్నారు. మైనర్ బాలిక తెలిపిన వివరాలను, ఆధారాలను పోలీసులు సేకరించారు. మైనర్ బాలిక తెలిపిన వివరాలను, ఆధారాలను పోలీసులు సేకరించారు. మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన రాకేష్ పై పిఓసిఎస్ఓ చట్టం, 354డి సెక్షన్ కింద కేసు నమోదు చేసి, అజ్ఞాతంలో ఉన్న రాకేష్ ఆచూకీ కోసం శ్రీ సిటీ పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. దిశ ఎస్ఓఎస్‌కు కాల్ చేయగానే నిముషాల వ్యవధిలో ఇంటికొచ్చి సమస్యను పరిష్కరించడంతో పాటు, నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులకు బాలిక తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. బాలికలు, మహిళలపై వేధింపులకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని దిశ పోలీసులు హెచ్చరించారు. నిమిషాల వ్యవధిలోనే బాధిత మైనర్ బాలిక ఇంటికి వెళ్లి ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శ్రీసిటీ పోలీసులను తిరుపతి జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి అభినందించారు.

షార్ శాస్త్రవేత్త ఎల్.శ్రీనివాసులుకు సత్కారం

శ్రీహరికోట (తడ), ఆగస్టు 1 ప్రభాతవార్త : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలో చాలాకాలం నుంచి పనిచేసిన సూళ్లూరుపేట నివాసి ఎల్.శ్రీనివాసులును షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ సన్మానించారు. సోమవారం శ్రీనివాసులు పదవీ విరమణ చేశారు. ఎల్.శీనుగా ఆయన ఇక్కడ ప్రసిద్ధి. అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం విఎఎల్ఎఫ్ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజరాజన్ సత్కరించి మెమెంటో ప్రదానం చేశారు. శ్రీహరికోటలోని వివిధ విభాగాలలో పనిచేసే అధికారులు, శాస్త్రవేత్తలు కూడా ఎల్.శ్రీనివాసులును సన్మానించారు. అనంతరం షార్ మెయిన్‌గేటు వద్ద ఆయనతో సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. ఇదిలావుంటే సూళ్లూరుపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కూడా ఎల్.శ్రీనివాసులుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తునట్లు తెలిసింది.

కాణిపాకంలో శాస్త్రసోక్తంగా సత్యనారాయణవ్రతం

కాణిపాకం, ఆగస్టు 1 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయంలో మంగళవారం సత్యనారాయణ వ్రతంను శాస్త్రోక్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయం అనుబంధ ఆలయమైన శ్రీశ్రీదేవి భూదేవి సయిత వరదరాజస్వామి ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి రోజున ఈవ్రతాన్ని నిర్వహించడం అనవాయితీ. ఈమేరకు ఆలయ మండపంలో ఈవ్రతాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయం అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ మండపంలో వుంచి సత్యనారాయణవ్రతంను నిర్వహించారు. ఈసందర్భంగా వ్రత మహిమల గురించి అర్చకులు భక్తులకు వివరించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అలాగే స్వామి, అమ్మవార్లకు రాత్రి గరుడసేవను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అలంకరించిన స్వామి, అమ్మవార్లను స్వామివారికి ప్రీతిపాత్రమైన గరుడవాహనంపై వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

అర్ధగిరిలో వైభవంగా అధిక శ్రావణ పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం అధిక శ్రావణ పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రతి నెలా ఆలయంలో పౌర్ణమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. ఈమేరకు ఆలయ ఛైర్మన్ పి.సురేంద్రారెడ్డి, ఈఓ వెంకట సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అర్చకులు మండపంలో సుదర్శనహోమం, ఆకుపూజ, ఉత్సవమూర్తులకు అభిషేకం, వడమాలసేవ, మధ్యాహ్నం సహస్రనామార్చన, ఆకుపూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి ప్రాకారోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అలంకరించిన స్వామివారిని ప్రత్యేక పల్లకిపై వుంచి ఆలయం, సంజీవరాయని పుష్కరిని చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. ఈసందర్భంగా భక్తుల కాలక్షేపం నిమిత్తం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదానం నిర్వహించడంతో పాటు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులతో ఆలయం కిక్కిరిసింది. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు,పాలకమండలి సభ్యులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

ఊట్లవారిపల్లె ఆడికృత్తిక ఉత్సవాలకు ఛైర్మన్,ఈఓలకు ఆహ్వానం

కాణిపాకం, ఆగస్టు 1 ప్రభాతవార్త: పాకాల మండలం ఊట్లవారిపల్లె శ్రీసుబ్రమణ్య స్వామివారి దేవస్థానంలో జరిగే ఆడికృత్తిక ఉత్సవాలకు రావాలని కోరుతూ ఆలయ ఛైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి కాణిపాకం దేవస్థానం ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులకు మంగళవారం కాణిపాకంలో ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఏటా ఊట్లవారిపల్లె శ్రీసుబ్రమణ్య స్వామివారి దేవస్థానంలో ఆడికృత్తిక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈఉత్సవాలకు ఆహ్వానం పలుకుతూ కాణిపాకం ఆలయ ఛైర్మన్, ఈఓలకు ఆహ్వానం పలుకుతూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. అలాగే ఉత్సవాల సందర్భంగా స్వామి, అమ్మవార్లకు నూతన పట్టువస్త్రాలను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సుబ్రమణ్యస్వామివారి దేవస్థానం సిబ్బంది ప్రకాష్, అర్చకులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ పోటీల్లో వడమాలపేట విద్యార్థుల ప్రతిభ

వడమాలపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త: అనకాపల్లి రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 29వ తేదీ నుంచి 30 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ రెజ్లింగ్ పోటీల్లో అండర్ 11,13,15 విభాగాల్లో జరిగిన పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా తరపున పాల్గొన్న వడమాలపేట విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించిన 9 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. 24 కిలోలు విభాగంలో 11 సంవత్సరాలు లోపు విద్యార్థులు తనుష్ బంగారు పతకాన్ని, దేవహర్ష వెండి పతకాన్ని, 26 కిలోల విభాగంలో మోహిత్ వెండి పతకాన్ని సాధించారు. 34 కిలోల విభాగంలో అంజలి, 84 కిలోల విభాగంలో యువ కిషోర్‌లు బంగారు పతకాలను సాధించారు. 50 కిలోల విభాగంలో పూడి శ్రవణ్ కుమార్ వెండిపతకాన్ని, రేవంత్ కుమార్ 42 కిలోల విభాగంలో కాంస్య పతకాన్ని, ప్రియదర్శిని 34 కిలోల విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. ఉదయకుమార్ 66 కిలోల విభాగంలో బంగారు పతకాన్ని, యూనస్ 59 కిలోల విభాగంలో వెండి పతకాన్ని, లతశ్రీ 52 కిలోల విభాగంలో వెండి పతకాన్ని, భానుప్రకాష్ 47 కిలోల విభాగంలో, జగదీష్ 42 కిలోల విభాగంలో, జయసూర్య 52 కిలోల విభాగంలో కాంస్య పతకాలను సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ నవనీతం, బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచి పతకాలు సాధించాలని వీరిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బంగారు వెండి పతకాలు సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ తెలిపారు.

నగరి ఓరుగుంటమ్మకు పూజలు

నగరి, ఆగస్టు 1 ప్రభాతవార్త: ఆడి నెల సందర్భంగా మంగళవారం మంగళవారం నగరి మున్సిపాలిటీ 11వ వార్డులోని కలైనర్ వీధిలో ఉన్న ఓరుగుంటాలమ్మకు భక్తిశ్రద్ధలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. నగరి ప్రజానీకాన్ని అందరూ సంతోషంగా జీవించాలని భక్తిశ్రద్ధలతో పూజలు, పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాసులు, సెల్వం, శశికుమార్, దేవిక, సంపూర్ణ, సరళ, విజయ, కల్పన, పద్మ, కస్తూరి, లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి గల్లా జన్మదిన వేడుకలు

రేణిగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి స్వగృహంలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగింది. గల్లా అరుణకుమారిని తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, గుంటూరు జిల్లాలకు చెందిన ప్రముఖులు శాలువలు కప్పి గజమాలతో సత్కరించారు. తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల వివిధ దేవాలయాల వేదపండితులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న అందరికి విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమం ప్రారంభంలో గల్లా అరుణ కుమారి కేక్ కట్ చేసి అందరికి పంచారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అమరరాజా సంస్థల ఫౌండర్ గల్లా రామచంద్రనాయుడు, అమర ఆస్పత్రి మేనేజింగ్‌డైరెక్టర్ గౌరినేని రమాదేవి, గల్లా, గౌరినేని కుటుంబ సభ్యులతో పాటు రాజగోపాల్, పులివర్తి నాని, గాలి భానుప్రకాష్, బొజ్జల సుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితరెడ్డి, పూతలపట్టు తెలుగుదేశం ఇన్‌చార్జి మురళి, గంగాధర నెల్లూరు చిట్టిబాబు, చిత్తూరు టీడీపీ నాయకులు వసంత కుమార్, ఊకా విజయకుమార్, నరసింహ యాదవ్, చిత్తూరు జిల్లా తిరుపతి జిల్లా, నెల్లూరు, గుంటూరు జిల్లా, రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన తెలుగు దేశం నాయకులు గల్లా అభిమానులు, వివిధ పార్టీల కార్యకర్తలు సమీప గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కర్నాటక డెప్యూటీ సిఎంను కలసిన ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త : కర్నాటక డెప్యూటీ సిఎం డికె శివకుమార్‌ను బెంగుళూరులోని ఆయన నివాసంలో మంగళవారం శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కుటుంబ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంతో మంచి అనుబంధం ఉన్న డికె శివకుమార్‌తో పరిస్థితులపై సమీక్షించారు. బెంగుళూరులోని నాయకులతో సన్నిహితంగా మెలిగే బియ్యపు మధుసూధనరెడ్డికి శ్రీకాళహస్తి అభివృద్ధి గురించి చర్చించారు. ఎంఎల్‌ఏతో పాటు ఆయన సతీమణి బియ్యపు వాణి ఉన్నారు.

శివయ్య సేవలో తనికెళ్ళ భరణి

శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త : దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి మంగళవారం సాయంత్రం సినీ రచయిత, నటుడు, పద్మశ్రీ తనికెళ్ళ భరణి కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్ వేదపండితులతో మేళ తాళాలతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల అం